GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 21-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



పేదల పింఛన్ల మాటున బోగస్ లబ్ధిదారులెందరు?

- భూపాలపల్లి జిల్లాలో 59,383 పింఛన్లు
- ప్రతి లబ్ధిదారుడి అర్హతను పరిశీలించేదెప్పుడు?
- మరణించిన వారి పేర్లపై కొనసాగుతున్నాయా?
- అనర్హుల ఖాతాల్లోకి సంక్షేమ సొమ్ము వెళ్తోందా?
- క్షేత్రస్థాయి విచారణకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతుందా?

5లో





క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

జిల్లా అంటే ఎవరి సొంతం కాదు.. జీవనోపాధి అంటే ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సిన అవసకం లేదు. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హిజ్రా కమ్యూనిటీకి చెందిన కోందరి మధ్య వెలుగుచూస్తున్న ఆధిపత్య పోరు ఇప్పుడ చర్లనీయాంశంగా మారుతోంది. తానే జిల్లా బాస్ అంటూ వ్యవహరిస్తూ, తన మాట వినని వారిపై బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఒకవైపు జీవనోపాధి కోసం పోరాటం.. మరోవైపు అధిపత్యం పేరుతో ఒత్తిడి.. వెరసి కమ్యూనిటీలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఐదు దశాబ్దాల ప్రజా ప్రస్థానం.. కోదాడ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర!

ం ఘనంగా యెర్నేని వెంకట్ రత్నం బాబు జన్మదిన వేడుకలు

ం పేదల పక్షపాతిగా, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు

ం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కోదాడను మరింత అభివృద్ధి చేస్తా: యెర్నేని బాబు



కోదాడ, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్): కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యెర్నేని వెంకట్ రత్నం బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యెర్నేని యువసేన సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నాయకుడికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని శకుంతల థియేటర్ వద్ద నిర్వహించిన ఈ వేడుకలు అభిమానుల కోలాహలం, కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ఏర్పాటు చేసి, ఘనంగా జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ యెర్నేని వెంకట్ రత్నం బాబు గత ఐదు దశాబ్దాలుగా కోదాడ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధాన్ని కొనసాగిస్తూ, విశేష ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, వివిధ ప్రజాప్రతినిధి హోదాల్లో పనిచేస్తూ కోదాడ పట్టణ అభివృద్ధికి తనదైన సేవలందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదల పక్షపాతిగా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే వ్యక్తిగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. సినిమా హాల్ బాబుగా ప్రజల అభిమానాన్ని చూరగొన్న యెర్నేని బాబు, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని తెలిపారు. పట్టుదల, ధైర్యం, కార్యదక్షత ఆయనకు ప్రత్యేక బలమని, ఏ పని చేపట్టినా దానిని పూర్తి చేసే వరకు వెనుకడుగు వేయని నాయకుడని ప్రశంసించారు. ఐదు దశాబ్దాలుగా ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ కోదాడ రాజకీయ, సామాజిక రంగాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న ఆయన మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పేదల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రజలతో తనకున్న అనుబంధం రాజకీయాలకు అతీతమైనదని, వారి ఆదరాభిమానాలను జీవితాంతం గౌరవిస్తూ ప్రజాసేవలో కొనసాగుతానని అన్నారు. అనంతరం తన సతీమణి, కోదాడ మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబుతో కలిసి అభిమానుల కేరింతలు, చప్పట్ల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్‌పర్సన్ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యెర్నేని యువసేన నాయకులు రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాదు, మైలారం శెట్టి భాస్కర్, కొండలు, పులి శ్రీను తదితరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని యెర్నేని వెంకట్ రత్నం బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వైద్య ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి: డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్

మంచిర్యాల నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్): జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. శుక్రవారం కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు దీపక్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు. విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి 'మీ ప్రమాణం'లో తప్పనిసరిగా హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. హాజరు వివరాలను రోజువారీగా జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్‌కు పంపిస్తామని తెలిపారు. రెండు ఆరోగ్య కేంద్రాల్లో టీకాల నిల్వలను పరిశీలించి, ప్రతి బుధ, శనివారాల్లో జరిగే టీకాల కార్యక్రమానికి ముందుగానే పిల్లల వివరాలను సిద్ధం చేసుకోవాలని, పర్యవేక్షకులు ఉపకేంద్రాల్లో కార్యక్రమాన్ని పరిశీలించాలని సూచించారు. గర్భిణులందరినీ వందశాతం నమోదు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఐరన్ ఫోలిక్ మాత్రలు అందజేయడంతో పాటు మాతా శిశు సంరక్షణ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్‌పీవీ టీకా కార్యక్రమంలో భాగంగా 14 ఏళ్లు నిండిన బాలికలకు టీకాలు వేయించాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ 'సాధారణ ప్రసవాలు ముద్దు.. సిజేరియన్లు వద్దు' అనే నినాదంపై గర్భిణులకు అవగాహన కల్పించి సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలన్నారు. ఈ-సంజీవని కార్యక్రమంలో రోగుల నమోదు, మందుల వివరాలు, మందుల నిల్వలను వందశాతం నమోదు చేయాలని తెలిపారు. జాతీయ కుష్ఠు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, పిల్లల్లో కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉంటే వారి వివరాలను నమోదు చేసి, పిల్లల వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించాలని సూచించారు. దీపక్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలతో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు, వివరాల నమోదు, మందుల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి వారం వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ నిర్వహించే సమీక్ష సమావేశానికి ముందే నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట వైద్యాధికారులు డాక్టర్ దివ్య, డాక్టర్ రేవంత్, డాక్టర్ అనిల్, దీపక్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మియాపూర్ సర్కిల్–48 లో ఇందిరా మహిళా....

భీమా పథకం - 6 వార్డుల్లో అవగాహన, నమోదు కార్యక్రమం....

క్రైమ్ మిర్రర్ మియాపూర్: మియాపూర్ సర్కిల్–48, సిఎంసీ పరిధిలోని మొత్తం 6 వార్డుల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా భీమా పథకం ప్రయోజనాలు అందించేందుకు ప్రజా అవగాహన మరియు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నారు.

కార్యక్రమం జరిగే ప్రదేశాలు:

హఫీజ్‌పేట్ వార్డు – 236:లి హఫీజ్‌పేట్ వార్డు కార్యాలయం,
మదీనగూడ వార్డు – 237:లి మహిళా భవన్, శాంతినగర్, చందానగర్ వార్డు – 238:లి డా. బి.ఆర్. అంబేద్కర్ కళ్యాణ మండపం,
దీప్తిశ్రీ నగర్ వార్డు – 239:లి గౌతమి నగర్ వార్డు కార్యాలయం,
మియాపూర్ వార్డు – 240:లి డి.కె. ఎన్‌క్లేవ్ సొసైటీ కార్యాలయం, మక్తా మహబూబ్‌పేట్ వార్డు – 241:లి జె.పి. నగర్ సొసైటీ కార్యాలయంఅర్హులైన మహిళలు తమ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డులి తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు కోరారు.

పాల్వాయి సేవలు మరవలేనివి

పాల్వాయి స్రవంతి రెడ్డి...బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు

చండూరు, క్రైమ్ మిర్రర్: దివంగత రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గానికి చేసిన సేవలు ఎన్నటికి మరవలేనివని ఆయన తనయురాలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన 90వ జయంతిని చండూరులో బీఆర్ఎస్ నాయకులు, ఆయన అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చూపిన బాటలోనే పయణించి కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటు వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని, పేదలకు తన సాయం అందిస్తానని తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను సేవలను కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బీఆర్ఎస్ మండల కీలక నేత,మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేకర్, ముఖ్యనేత తేలుకుంట్ల జానయ్య, కౌన్సిలర్ కొనెడ్డి మధు, సామ యాదిరెడ్డి, తేలుకుంట్ల చంద్రశేకర్, మాజీ కోఆప్షన్ రావిరాల నగేష్, ఇరిగి రామన్న, తాడిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



తండ్రి ఆశయాలే తనకు ఆదర్శం : పాల్వాయి స్రవంతి రెడ్డి

చండూరులో ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

నివాళులర్పించిన అభిమానులు



నల్లగొండ క్రైమ్ మిర్రర్ (అక్టోబర్ 20) : దివంగత నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను చండూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమార్తె పాల్వాయి స్రవంతి రెడ్డి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన విధానాన్ని స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి అభిమానులు,నాయకులు మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి,దుబ్బ రాజశేఖర్ ,బోయపల్లి లింగయ్య,మార్తా మోహన్ రెడ్డి,జిట్టగొని మల్లేష్, సురిగి లింగస్వామి,మేకల రాకేష్ రెడ్డి,చింటూ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఎర్త్ సెంటర్ పర్యావరణ కృషి గొప్పగా ఉంది: త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు , (కడ్తాల): చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు పర్యావరణ స్పృహ, జ్ఞానం అందించడంలో ఎర్త్ సెంటర్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేన రెడ్డి కొనియాడారు. శుక్రవారం ఆయన కడ్తాల్ మండలం అన్మస్‌పల్లిలోని ఎర్త్ సెంటర్‌ను సతీసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా త్రిపుర రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన వెదురుతో, అక్కడి సాంకేతిక నిపుణులు నిర్మించిన రెండు వెదురు హాళ్లను గవర్నర్ పరిశీలించి ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఆహ్లాదకరమైన సహజ వాతావరణంలో ఏర్పాటు చేసిన వివిధ ఎకోసిస్టమ్స్ నమూనాల ప్రదర్శన వినోదంతో పాటు విజ్ఞానదాయకంగా ఉందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) సంస్థను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి, ఆర్టీఐ (=×) మొదటి కమిషనర్ దిలీప్ రెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు డాక్టర్ దొంతి నరసింహ రెడ్డి, సీజీఆర్ కార్యనిర్వహణ అధికారి నారాయణ రావు, ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కల్పిస్తున్నారా.. ఉసురు తీస్తున్నారా?

రోజంతా కష్టపడితే చేతికి వచ్చేది రూ.150 మాత్రమేనా?

సూరారం ఉపాధి హామీ కూలీల తీవ్ర ఆవేదన

అధికారులు స్పందించాలని వేడుకోలు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకం ఒక ఆధారంగా నిలవాల్సి ఉండగా, సూరారం గ్రామంలో మాత్రం కూలీలకు నిరాశే మిగులుతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. రోజంతా ఎండనకా, వాననకా కష్టపడి పనిచేస్తున్నా తమ ఖాతాల్లో రోజుకు కేవలం రూ. 150 మాత్రమే జమ అవుతున్నాయని ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు. కుటుంబ పోషణ కోసం కూలి పనులపై ఆధారపడుతున్న తమకు రోజంతా శ్రమించినా ఆశించిన స్థాయిలో కూలి అందకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని చెబుతున్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కుటుంబ ఖర్చుల మధ్య రూ. 150తో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు.

శ్రమకు తగిన ప్రతిఫలం ఏది?

ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు వేతనాలు ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తున్నారు? పని కొలతలు సక్రమంగా నమోదు చేస్తున్నారా? హాజరు, పని దినాలు, కొలతల నమోదులో ఏమైనా లోపాలు ఉన్నాయా? కూలీలకు తక్కువ వేతనం రావడానికి అసలు కారణమేంటి? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.

అధికారులు స్పందించరా?



సూరారం ఉపాధి హామీ కూలీల ఆవేదనను సంబంధిత అధికారులు తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కూలీల పని వివరాలు, మస్టర్ రోల్స్, పని కొలతలు, వేతనాల చెల్లింపులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, లోపాలు ఉంటే సరిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కష్టానికి తగిన కూలి అందక నిరుపేద కుటుంబాలు ఇబ్బందులు పడుతుంటే సంబంధిత అధికారులు మౌనం వహించడం ఎంతవరకు సమంజసం? కూలీల సమస్యకు పరిష్కారం చూపించి, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా? కూలీల శ్రమకు గౌరవం దక్కాలి.. వారి హక్కులకు భరోసా కల్పించాలి!

నిరుపేద కుటుంబానికి భద్రత ఇందిరమ్మ భీమా..!

-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట,(క్రైమ్ మిర్రర్): నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ బీమా ఆర్థిక భరోసా కల్పిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్వాల గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ భీమా పథకానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి,సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమైపోతుందని అలాంటి వారి బాధలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించారన్నారు.ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని కుటుంబానికి అండగా నిలిచే వ్యక్తి దూరమైనప్పుడు ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు బీమా పథకాలు ఉపయోగపడతాయని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని బిఆర్ఎస్ నాయకులు మాత్రం కోట్లనా కోట్లు సంపాదన వెనుకేసుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తుందని, అదే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారి సొంత పార్టీ నాయకులకు పని చేసుకున్నారని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ ల కుటుంబమని,స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతలవారీగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రతి ఒక్కరికి అమలు



అయ్యేటట్లుగా అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోప్రత్యేక అధికారి రమాదేవి,గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి,ఉప సర్పంచ్ మల్లేష్,తహసిల్దార్ రాజేందర్ రెడ్డి,ఇన్చార్జి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్,కళ్ళు సాయిలు, సర్పంచులు కొట్టం నరేందర్ రెడ్డి,బర్కం యాదయ్య,మామిడిపల్లి భాస్కర్,నాయకులు పట్లూరి జగదీశ్వర్,గూడ వీరేశం,శ్రీనాథ్,చేవెళ్ల నర్సింహా,శ్రీశైలం,రావుల పెంటయ్య,ఆంజయ్య గౌడ్,చేవెళ్ల యాదయ్య,ప్రకాష్ గౌడ్,రాజేందర్ రెడ్డి, కిష్టయ్య,నాయకులు మహిళలు పాల్గొన్నారు.

జిల్లా బాస్ ఎవరు? ఆధిపత్యం చెలాయించే హక్కు ఎవరిచ్చారు?



కొత్తగూడెం నుంచి వచ్చి.. జిల్లా బాస్‌గా చెలామణి?

స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం.. కొత్తగూడెం--పాల్వంచ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థావరం ఏర్పాటు చేసుకుని, జిల్లాలోని హిజ్రా కమ్యూనిటీపై తనకే పూర్తి ఆధిపత్యం ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. తన మాటకు ఎదురుచెప్పిన వారిని జిల్లాలో ఉండనివ్వమంటూ హెచ్చరిస్తున్నారని వాపోతున్నారు.

భిక్షాటన చేయాలన్నా అనుమతి తీసుకోవాలా?

కాటారం సబ్‌డివిజన్ పరిధిలోని హిజ్రాలు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వచ్చి భిక్షాటన చేయడానికి సైతం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారికే కొన్ని ప్రాంతాల్లో తిరిగేందుకు అవకాశం కల్పిస్తూ, ఇతరులను అడ్డుకుంటున్నారని బాధితులు చెబుతున్నారు. జీవనోపాధి కోసం ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛను కూడా ఆధిపత్య ధోరణితో నియంత్రించే ప్రయత్నం జరుగుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎదురు తిరిగితే బెదిరింపులా?

స్థానిక హిజ్రాలను రౌడీలు, చీటర్లు అంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని, తమ మాట వినకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతేకాకుండా ఎదురు తిరిగితే చంపిస్తానని బెదిరిస్తున్నారనే ఫిర్యాదులు కూడా వినిపిస్తున్నాయి. స్థానికంగా కొందరిని తనకు అనుకూలంగా మలుచుకుని, మిగిలిన వారిపై ఒత్తిళ్లు తెస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవాలను పోలీసులు విచారణ ద్వారా నిర్ధారించాల్సి ఉంది.

జిల్లా బాస్ అనే హోదా ఎవరిచ్చారు?

ఒక వ్యక్తి తనను తాను జిల్లా నాయకురాలిగా ప్రకటించుకున్నంత మాత్రాన మొత్తం కమ్యూనిటీపై పెత్తనం చెలాయించే అధికారం వస్తుందా? ఇతరులు ఎక్కడ ఉండాలి.. ఎక్కడ తిరగాలి.. ఎక్కడ జీవనోపాధి పొందాలి అనే విషయాలను నిర్ణయించే హక్కు ఎవరు కల్పించారు? కమ్యూనిటీలో నాయకత్వం ఉండొచ్చు.. విభేదాలు ఉండొచ్చు.. కానీ వాటి పేరుతో ఇతరుల స్వేచ్ఛను హరించడం, బెదిరింపులకు పాల్పడడం సమంజసమేనా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ప్రచారం.. వాస్తవాలేమిటి?

సదరు వ్యక్తికి భూపాలపల్లిలో పెద్ద ఇల్లు, ఖరీదైన కారు, బంగారం, వడ్డీ వ్యాపారాలు ఉన్నాయంటూ స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారంలో ఉన్న అంశాలకు సంబంధించి ఎలాంటి నిర్ధారిత ఆధారాలు ప్రస్తుతం అందుబాటులో లేవు. కేవలం ప్రచారాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణయానికి రావడం సరికాదు. అవసరమైతే సంబంధిత అధికారులు చట్టబద్ధంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి.

పోలీసులు స్పందించాలి.. బాధితులకు భరోసా కల్పించాలి

హిజ్రా కమ్యూనిటీలో అంతర్గతంగా ఎలాంటి విభేదాలున్నా అవి బెదిరింపులు, దౌర్జన్యాలకు దారితీయకూడదు. ప్రాణహాని హెచ్చరికలు, జీవనోపాధికి అడ్డంకులు సృష్టిస్తున్నారనే ఆరోపణలపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి భద్రతకు భరోసా కల్పించడంతో పాటు, ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కమ్యూనిటీ సభ్యులు కోరుతున్నారు.

ఇప్పటికైనా ఆధిపత్యానికి అడ్డుకట్ట పడేనా?

భూపాలపల్లి జిల్లాలో హిజ్రా కమ్యూనిటీకి స్వేచ్ఛగా జీవించే హక్కు లేదా? జిల్లా బాస్ అంటూ చెప్పుకుంటున్న వారి ఆధిపత్యానికి అడ్డుకట్ట పడేదెప్పుడు? బెదిరింపుల ఆరోపణలపై పోలీసులు స్పందిస్తారా? బాధితులకు న్యాయం జరుగుతుందా? ఇవి కేవలం ప్రశ్నలు మాత్రమే కాదు.. తమ జీవనోపాధి, గౌరవం, భద్రత కోరుకుంటున్న బాధితుల ఆవేదనగా మారుతున్నాయి.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం:



క్రైమ్ మిర్రర్ ఆమనగల్లు, నవంబర్ 20: అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన నేహా తబస్సుమ్ (భర్త ఫరీద్)కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 42,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పసుపుల జంగయ్య, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు శివలింగం, కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతనిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, మాజీ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శీను నాయక్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, శీను, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు పురపాలక సంఘంలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా' ప్రారంభం

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం' నమోదు ప్రక్రియ శుక్రవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ ఎన్. పత్యా నాయక్, ప్రత్యేక అధికారి కె. సురేష్, వైస్ చైర్‌పర్సన్ టి. గీత, కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, తొలిరోజు 75 మంది లబ్ధిదారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.రానున్న రోజుల్లో పట్టణంలోని మొత్తం 15 వార్డులలో దశలవారీగా నమోదు ప్రక్రియ చేపడతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎన్. జగన్, జె. ధోలి, ఎన్. సునీత, ఏ. రమేష్, ఎమ్. వెంకటయ్య, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, ఇన్‌ఛార్జ్ మేనేజర్ సి. ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.



వెల్దండలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

- పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లబ్ధిదారులకు బీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్, మంజుల శ్రీనివాస్, వెంకటేష్, దేవేందర్, శేఖర్, బొక్కల శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్, ఈదులపల్లి ఆనంద్, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పుస్తక పఠనంతోనే విద్యార్థుల విజ్ఞాన వికాసం

విష్ణు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగజ్యోతి

ఘనంగా ముగిసిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 20: నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి మాట్లాడుతూ.. పుస్తకాలు విద్యా వికాసానికి ముఖద్వారాలని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. మనిషిని ఉన్నతమైన, పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దడంలో పుస్తకాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేతలను కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సురేష్ తదితరులు అభినందించారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకుని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనపై డీఈఓ ఆకస్మిక తనిఖీలు

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి: డీఈఓ రమేష్ కుమార్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి, (నాగర్ కర్నూల్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ సూచించారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి మండలంలోని చిన్న కార్వాముల, పెద్ద కార్వాముల, పెద్దకొత్తపల్లి ఎంఆర్‌సీ, గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించి బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి, తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు, పాఠ్యాంశాలపై వారి అవగాహన స్థాయిని ప్రశ్నల ద్వారా అంచనా వేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అనుసరించాలని, సమయపాలన పాటిస్తూ బాధ్యతతో విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే చదవడం, రాయడం, గణితంపై పటిష్టమైన పట్టు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని డీఈఓ సూచించారు. ఈ తనిఖీల్లో డీఈఓ వెంట జీసీడీఓ నిర్మల, ఎఫ్ఎల్ఎన్ కోఆర్డినేటర్ జనార్దన్ రెడ్డి, సీఆర్పీ మురళి తదితరులు ఉన్నారు.



పేదల పింఛన్ల మాటున బోగస్ లబ్ధిదారులెందరు?

పింఛన్ల వర్ధల లబ్ధిదారుల వివరాలు

క్రమం.	పింఛన్ రకం	లబ్ధిదారుల సంఖ్య
1	వృద్ధాప్య పింఛన్లు	25,903
2	వితంతు పింఛన్లు	22,553
3	దివ్యాంగుల పింఛన్లు	6,965
4	గీత కార్మికులు	1,710
5	ఒంటరి మహిళలు	1,254
6	చేనేత కార్మికులు	912
7	బీడీ కార్మికులు	48
8	ఫైలేరియా బాధితులు	38
	మొత్తం లబ్ధిదారులు	59,383

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:పేదరికంలో ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలవాల్సిన ప్రభుత్వ పింఛన్ల పథకంలో అక్రమాలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పింఛన్ల పంపిణీ వ్యవస్థపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్హులైన పేదలు పింఛన్ కోసం ఎదురుచూస్తుంటే, మరోవైపు అనర్హులు కూడా ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని పొందుతున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

59,383 మంది లబ్ధిదారులు.. అర్హులెందరు?

తెలంగాణ ప్రభుత్వ అధికారిక చేయూత పింఛన్ల డ్యాష్‌బోర్డ్ ప్రకారం నవంబర్ 20, 2026 నాటికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 59,383 మంది పింఛన్ లబ్ధిదారులుగా నమోదయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో లబ్ధిదారులున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరి అర్హతను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మరణించిన వారి పేర్లపై పింఛన్లు కొనసాగుతున్నాయా?

గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే వారి పేరుపై ఉన్న పింఛన్ వెంటనే నిలిపివేయబడుతోందా? మరణ ధ్రువీకరణ వివరాలు పింఛన్ల డేటాతో అనుసంధానమై ఉన్నాయా? మరణించిన వ్యక్తుల పేర్లతో ఇతరులు పింఛన్ డబ్బులు పొందుతున్న అవకాశాలున్నాయా? అనే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఆర్థిక స్థోమత ఉన్నవారికి ప్రభుత్వ ఆసరా అవసరమా?

ప్రభుత్వ పింఛన్లు నిజంగా అవసరమైన నిరుపేదలకు అందుతున్నాయా? లేక ఆర్థికంగా స్థోమత ఉన్నవారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనర్హులైన వ్యక్తులు కూడా లబ్ధి పొందుతున్నారా? అన్నది పరిశీలించాలి. ప్రత్యేకించి భూములు, ఆస్తులు, వాహనాలు, ఆదాయ వివరాలు, ప్రభుత్వ ఉద్యోగ సంబంధిత అర్హత నిబంధనలను సంబంధిత శాఖల రికార్డులతో సరిపోల్చాల్సిన అవసరం ఉంది. దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైద్య ధ్రువీకరణ పత్రాల ప్రామాణికతను కూడా పరిశీలించాలి.

గతంలోనే సీపజి నివేదికలో సంచలన అంశాలు

తెలంగాణలో ఆసరా పింఛన్ల అమలుపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గతంలో నిర్వహించిన పనితీరు ఆడిట్‌లో పలు లోపాలను గుర్తించింది. 2018-19 నుంచి 2020-21 మధ్య కాలానికి సంబంధించిన ఆడిట్‌లో సుమారు 2.02 లక్షల మంది అనర్హులకు రూ.1,175 కోట్ల మేర పింఛన్లు చెల్లించినట్లు నివేదిక వెల్లడించింది. మరణించిన లబ్ధిదారుల పేర్లపై చెల్లింపులు, అర్హతలకు విరుద్ధంగా పింఛన్ల మంజూరు వంటి అంశాలను కూడా ప్రస్తావించింది. ఈ నివేదిక రాష్ట్రవ్యాప్త ఆడిట్‌కు సంబంధించినదే తప్ప భూపాలపల్లి జిల్లాలో అంత మొత్తంలో అక్రమాలు జరిగినట్లు

అర్హుల పొట్టకొట్టకుండా.. అనర్హులపై చర్యలేవి?

పింఛన్లలో అక్రమాలు ఉన్నాయనే అనుమానంతో నిజమైన పేదల పింఛన్లను నిలిపివేయడం పరిష్కారం కాదు. అనర్హులను గుర్తించి, వారికి నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకుని, ఆధారాలతో విచారణ పూర్తి చేసిన తర్వాతే తగిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలి. జిల్లాలో నమోదైన 59,383 మంది పింఛన్ లబ్ధిదారుల జాబితాపై సమగ్ర సమీక్ష నిర్వహించి, ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. పేదలకు అందాల్సిన ప్రభుత్వ సొమ్ము అనర్హుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం పేదలకు అండగా నిలవడం. ఆ లక్ష్యం నెరవేరాలంటే పింఛన్ల పంపిణీలో పారదర్శకత తప్పనిసరి. అధికారులారా.. రికార్డులు పరిశీలిస్తారా? క్షేత్రస్థాయికి వెళ్తారా? అర్హులకు న్యాయం చేస్తారా?



అర్థం చేసుకోరాదు. అయినప్పటికీ ప్రస్తుత జిల్లా పింఛన్ల వ్యవస్థను సమీక్షించాల్సిన అవసరాన్ని ఈ అంశాలు గుర్తుచేస్తున్నాయి.

అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఎప్పుడు?

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్, సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ప్రతి గ్రామంలో పింఛన్ లబ్ధిదారుల జాబితాను పరిశీలించి..

1. మరణించిన లబ్ధిదారుల పేర్లను గుర్తించాలి.
2.అనర్హులుగా అనుమానం ఉన్నవారి వివరాలను ధ్రువీకరించాలి.
3. దివ్యాంగుల పింఛన్ల వైద్య ధ్రువీకరణను పరిశీలించాలి.
4.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పింఛన్లు పొందుతున్నవారిని గుర్తించాలి.
5.ఒకే కుటుంబంలో నిబంధనలకు విరుద్ధంగా పింఛన్లు పొందుతున్నారా పరిశీలించాలి.
6. పింఛన్ డబ్బులు నిజమైన లబ్ధిదారులకే చేరుతున్నాయో లేదో నిర్ధారించాలి.

ఈ తనిఖీలను కేవలం కార్యాలయాల్లో కూర్చుని రికార్డుల పరిశీలనకే పరిమితం చేయకుండా గ్రామాల్లో నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారణ చేపట్టాలి.

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. 'క్రైమ్ మిర్రర్' కాపు కాస్తుంది

ఆమనగల్లు మండలంలో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభం



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు, నవంబర్ 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ఆమనగల్లు మండలంలో శుక్రవారం ప్రారంభమైంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తురాలు శ్రీపతి అండాలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా అధికారులు పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆమనగల్లు మండలంలో మొత్తం 4,668 కుటుంబాలు, 5,285 ఆహార భద్రత (రేషన్) కార్డులు ఉన్నాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఆకుతోటపల్లిలోని మొత్తం 847 ఆహార భద్రత కార్డుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. తదుపరి దశలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఇందుకు సంబంధించిన గ్రామాల వారీగా షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేస్తామని పేర్కొన్నారు. రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాల వివరాలను కూడా ప్రభుత్వ తదుపరి మార్గదర్శకాల ప్రకారం నమోదు చేస్తామన్నారు.నాలుగు వారాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అర్హులైన ప్రజలు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు మొబైల్ నంబర్ వివరాలతో గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు. నమోదు పూర్తయిన వెంటనే లబ్ధిదారుల ఫోన్లకు నిర్ధారణ సందేశం అందుతుందని, అవసరమైన చోట ఓటీపీ ద్వారా ధృవీకరణ ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి, ఎంపీడీవో జి. జయరామ్ విజయ్, ఎంపీఓ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, పంచాయతీరాజ్ ఏఈ అభిషేక్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదు: కాంగ్రెస్ నేతలు



మునుగోడు క్రైమ్ మిర్రర్ (అక్టోబర్ 20): ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై పున్న కైలాష్ నేత చేసిన వ్యాఖ్యలను మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తీవ్రంగా ఖండించారు. మునుగోడులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పలువురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్న లక్ష్యంతో రాజగోపాల్ రెడ్డి పనిచేస్తున్నారని, భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. బీజేపీ నాయకులకు పదవులు కట్టబెడుతున్నారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని, పార్టీ కోసం పనిచేసిన వారికే బాధ్యతలు అప్పగించారని స్పష్టం చేశారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని నిధులు అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయినా ఎమ్మెల్యే తన సొంత నిధులతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు..రాజగోపాల్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని, మునుగోడు అభివృద్ధికి అందరూ సహకరించాలని నాయకులు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ నాయకుడికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మునుగోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మర్రిగూడ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ బుజ్జి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పల్లె వెంకన్న గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నంనేని రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా!

మరిపడిగలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ గూడెపు కుమార్

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మరిపడిగ గ్రామంలో ప్రారంభమైంది. ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ పథకాన్ని గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గూడెపు కుమార్ మాట్లాడుతూ.. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఈ పథకం కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు అవసరమైన వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు వీలుగా గ్రామపంచాయతీలో నూతన కంప్యూటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన కుటుంబాలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో గ్రామపంచాయతీ కార్యాలయం అందుబాటులో ఉంటుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోప్పరి సోమయ్య, గ్రామ కార్యదర్శి మధు, పాలకవర్గ వార్డు సభ్యులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కమిషనర్ నాగిరెడ్డి

పౌరసరఫరాల కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 20: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నూతన కమిషనర్‌గా ఇటీవల నియమితులైన నాగిరెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే, తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) నేతృత్వంలోని సంఘం ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపి, రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల మేరకు రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలని, క్వింటాలుకు రూ.300 కమిషన్ చెల్లించాలని కోరారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ వేయింగ్ బ్రిడ్జిల ఏర్పాటు, రూ.10 లక్షల ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో డీలర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. దీనిపై కమిషనర్ నాగిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, డీలర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజుతో పాటు రాష్ట్ర ప్రతినిధులు, పలువురు డీలర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి పట్టణంలో మైసూరు పులిగా ప్రసిద్ధి చెందిన టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానికంగా అబ్దుల్ ఖాదర్ నివాసం ఎదురుగా ఏర్పాటు చేసిన టిప్పు సుల్తాన్ భారీ ఫ్లెక్సీ వద్ద ముస్లిం మైనార్టీ నాయకులు, పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో సమావేశమై ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడు టిప్పు సుల్తాన్ అని కొనియాడారు. మైసూరు పాలకుడిగా ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంస్కరణలు, మత సామరస్యానికి ఇచ్చిన ప్రాధాన్యత నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. రాకెట్ల వినియోగం వంటి సాంకేతిక ప్రయోగాలతో సైనిక రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారని గుర్తుచేశారు. నక్కలా వందేళ్లు బతకడం కంటే సింహంలా ఒక్కరోజు బతకడం మిన్న అనే ఆయన నినాదం యువతలో ధైర్యం, దేశభక్తి నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు, పెద్దలు, యువజన నాయకులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం కార్యనిర్వాహక సభ్యుడిగా అరెకంటి శివప్రసాద్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: నాగర్‌కర్నూల్ జిల్లా జూపల్లి గ్రామానికి చెందిన అరెకంటి శివప్రసాద్ తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వార్డు సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కులు, గౌరవం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల వార్డు సభ్యులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఐక్యంగా ముందుకు నడిపిస్తానని పేర్కొన్నారు. వార్డు సభ్యులకు తగిన గుర్తింపు, గౌరవం, హక్కులు కల్పించే దిశగా ఫోరం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత ఇందిరమ్మ బీమా భరోసా: శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత ఇందిరమ్మ బీమా భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని చైర్మన్ ప్రవీణ్ ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని కారణాలతో మరణించినప్పుడు, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. శంకర్ పల్లి సొసైటీ చైర్మన్ బొల్లారం శంకర్ పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు సంధ్యారాణి అశోక్ కుమార్, గణేష్, అశోక్, ప్రశాంత్, సమీ, కో ఆప్షన్ సభ్యులు మోయిన్, సొసైటీ డైరెక్టర్ మల్లికార్జున్, నాయకులు పూర్ణ, శ్రీనివాస్, భరత్, మధు, శ్రీకాంత్, చిన్న మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



కరువు కాటుకు ప్రజలు, రైతులు బలికాకముందే ప్రభుత్వం మేల్కొనాలి!

- ప్రజలకు నీటి కోతలు.. పాలకులకు పూర్తి జీతాలా?
- ఇదేనా ప్రజాస్వామ్యం?
- ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. చిలకల శ్రీనివాస్ యాదవ్

క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- కరువు కాటుకు ప్రజలు, రైతులు బలికాకముందే ప్రభుత్వం మేల్కొనాలి! ప్రజలకు నీటి కోతలు.. పాలకులకు పూర్తి జీతాలా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ప్రశ్న ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రాబోయే రోజుల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులు ఏర్పడితే వాటిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసిందా? కరువు పరిస్థితులు ఏర్పడిన తర్వాత సమీక్షలు నిర్వహించడం, ప్రజలు ఇబ్బందులు పడిన తర్వాత అధికారులను ఆదేశించడం, రైతులు పంటలు నష్టపోయిన తర్వాత పరామర్శించడం కాకుండా, సమస్యలు రాకముందే పరిష్కార మార్గాలు చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? అని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రశ్నించారు. ప్రజలకు తాగునీరు అందించడానికి మిషన్ భగీరథ పథకం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అనేక గ్రామాలు, కాలనీలు నీటి సమస్యలను ఎదుర్కొంటున్నాయనే ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయి? ఇంటింటికీ నీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను ఎందుకు పట్టించుకోవడం లేదు? నీటి సరఫరా వ్యవస్థలో లోపాలు ఉంటే వాటిని సరిదిద్దే బాధ్యత ఎవరిది? ప్రజలు నీటి కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వద్ద ఉన్న ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ఏమిటి? గ్రామాలు, పట్టణాల్లో నీటి నిల్వలు ఎంత ఉన్నాయి? చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, భూగర్భ జలాల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారా? నీటి ఎద్దడి ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారా? ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, కొత్త బోర్లు, పాత బోర్ల మరమ్మతులు, పైప్‌లైన్‌ల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించారా? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? సాగునీటి విషయంలో కూడా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, కుంటల ద్వారా రైతులకు అవసరమైన నీరు అందించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతే రైతులకు నష్టపరిహారం అందించే విధానం ఏమిటి? పంటల సాగు ప్రణాళికపై రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నారా? రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండటం ఎందుకు? కరువు వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు.. కరువు రాకముందే చర్యలు తీసుకోవడమే నిజమైన ప్రజాపాలన!



ప్రజల ప్రాణాలకు, రైతుల పంటలకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నీరు ఎంతో కీలకం. ఈ అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా సమగ్ర సమీక్ష నిర్వహించి ప్రజలకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. ప్రజలు పన్నులు కడుతున్నారు.. నీటి బిల్లులు చెల్లిస్తున్నారు.. విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు.. ఒక్కరోజు ఆలస్యమైతే జరిమానాలు కూడా భరిస్తున్నారు. మరి ప్రజలకు కనీస తాగునీరు అందించడంలో విఫలమైతే పాలకులు, అధికారులు బాధ్యత వహించరా? ప్రజలకు నీటి కోతలు విధిస్తే.. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించే ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల జీతాల్లోనూ కోత విధించే విధానం ఎందుకు ఉండకూడదు? ప్రజలకు ఒక న్యాయం.. పాలకులకు మరొక న్యాయమా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఓట్లు అడిగే సమయంలో ప్రజలు గుర్తుకొస్తారు.. గెలిచిన తర్వాత ప్రజల కష్టాలు గుర్తుకు రావా? ప్రజల సమస్యలను పరిష్కరించలేని పాలనకు అర్థం ఏమిటి? ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదా? కరువు తలుపు తడుతున్న వేళ ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తమై తాగునీరు, సాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలని, రైతులకు నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళిక అమలు చేయాలని, గ్రామాలు మరియు పట్టణాల్లో నీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పిఏసి సభ్యుడు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పాలనను ప్రశ్నించడం ప్రజల హక్కు అని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, ఉమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా -- తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ స్పష్టం చేశారు.

అధికార పార్టీలోనే రాజగోపాల్ రెడ్డి సింహగర్జన!

- నిధుల కేటాయింపులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్.
- ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజల మద్దతు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ చర్చకు తెర
- మిగతా ఎమ్మెల్యేలు కూడా గొంతు కలుపుతారా?

క్రైమ్ మిర్రర్, మునుగోడు అక్టోబర్ 20: అధికార కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ సొంత ప్రభుత్వంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సింహగర్జన చేస్తున్నారు. నియోజకవర్గానికి నిధుల కేటాయింపులు, అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ తన అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీలో ఉంటూనే ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ఆయన తీరుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల నుంచి మద్దతు లభిస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.ఇదిలా ఉండగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులపై ఇలాంటి అసంతృప్తే ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డి చేస్తున్న పోరాటానికి ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా మద్దతుగా నిలుస్తారా? ఆయన బాటలో నడుస్తారా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.ఒకవేళ జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా నిధుల కేటాయింపుల అంశంపై ఏకతాటిపైకి వస్తే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రతినిధుల అసంతృప్తిని గుర్తించి, నియోజకవర్గాల వారీగా నిధుల కేటాయింపులు, అభివృద్ధి పనులపై స్పష్టత ఇవ్వాలని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.ప్రభుత్వం ఈ అసంతృప్తిని సకాలంలో పరిష్కరించకపోతే భవిష్యత్తులో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి రావచ్చనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.



సరకా లేబొరేటరీస్ నిర్లక్ష్యంపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి

- కాలుష్య నియంత్రణ మండలి పలుమార్లు నోటీసులిచ్చినా మారని యాజమాన్యం తీరు
- విషవాయువు లీకేజీతో ఇద్దరి మృతి
- గేదెల మరణాల నుంచి విషవాయువు ప్రమాదం వరకు ఎన్నో హెచ్చరికలు
- అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: మెట్టు శ్రీధర్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 20: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని సరకా లేబొరేటరీస్ పరిశ్రమలో క్లోరోఫామ్ విషవాయువు లీకేజీ కారణంగా ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటనపై సమగ్ర ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. అక్టోబర్ 22న రాత్రి సుమారు 11:30 గంటలకు జరిగిన ఈ ప్రమాదం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సరకా లేబొరేటరీస్ పరిశ్రమకు గతంలో కాలుష్య నియంత్రణ మండలి పలుమార్లు నోటీసులు, ఆదేశాలు జారీ చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పరిశ్రమకు సంబంధించిన అనుమతులు, తనిఖీ నివేదికలు, కాలుష్య నియంత్రణ మండలి నోటీసులు, గేదెల మరణాలపై జరిగిన విచారణ, తాజా విషవాయువు ప్రమాదం, పరిశ్రమ మూసివేత ఉత్తర్వుల వివరాలను సేకరించినట్లు తెలిపారు. నవంబర్ 19న అందిన సమాచారంలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి రికార్డుల ప్రకారం 2020 నవంబర్ 23, 2021 అక్టోబర్ 7, డిసెంబర్ 1, 2023 సెప్టెంబర్ 13, 2025 ఫిబ్రవరి 8, 2026 మార్చి 13, ఆగస్టు 6 తేదీల్లో పరిశ్రమకు వివిధ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడైందన్నారు. ఇన్ని సార్లు నోటీసులు ఇచ్చినా పరిశ్రమలో భద్రతా లోపాలు ఎందుకు కొనసాగాయని, గత ఆదేశాలను యాజమాన్యం అమలు చేసిందా లేదా అనే అంశాలపై విచారణ జరపాలని కోరారు. ఇదే పరిశ్రమకు సంబంధించి గేదెల మరణాల అంశంపై 2024 సెప్టెంబర్ 19, 2025 జనవరి 31 తేదీల్లో కాలుష్య నియంత్రణ మండలి సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖలు రాసినట్లు తెలిపారు. రెవెన్యూ, పశువైద్య, కాలుష్య నియంత్రణ శాఖల అధికారులతో విచారణ జరిపించి మరణాలకు కారణాలు గుర్తించాలని, బాధితులకు పరిహారం అంచనా వేయాలని కోరినట్లు వివరించారు. అయితే ఆ విచారణలో ఏమి తేలింది? బాధితులకు పరిహారం అందిందా? పరిశ్రమపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 23న అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఉత్పత్తి విభాగం–2లో రియాక్టర్ నుంచి క్లోరోఫామ్ వాయువులు లీకైనట్లు గుర్తించారని తెలిపారు. ప్రమాద సమయంలో రియాక్టర్‌లో సుమారు 1,750 లీటర్ల క్లోరోఫామ్ సెపరేషన్ లేయర్ ఉన్నట్లు పరిశ్రమ అధికారులు వెల్లడించినట్లు తనిఖీ నివేదికలో నమోదైందన్నారు. విషవాయువులకు గురైన ఇద్దరిని నారాయణ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని పేర్కొన్నారు. తనిఖీల్లో స్ప్రుబ్బర్ వెంటిలేషన్ పైప్, హెచ్‌డీపీఈ వాల్వ్ దెబ్బతినడం, స్ప్రుబ్బర్ డక్ట్ సమీపంలో లీకేజీ అవశేషాలు కనిపించడం వంటి లోపాలను అధికారులు గుర్తించారని తెలిపారు. క్లోరోఫామ్ లీకేజీని ముందుగానే గుర్తించే అలారం సెన్సార్లు లేకపోవడం, అవసరమైన అదనపు భద్రతా ఏర్పాట్లు లేకపోవడం పరిశ్రమ భద్రతా ప్రమాణాలపై అనుమానాలు కలిగిస్తోందన్నారు. ప్రమాదకర రసాయనాలు వినియోగించే పరిశ్రమలో ఇలాంటి లోపాలు ఉండటం కార్మికుల ప్రాణాలకు ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సిగాచి పరిశ్రమ దుర్ఘటన తర్వాత కూడా రాష్ట్రంలోని ప్రమాదకర పరిశ్రమల భద్రతపై ప్రభుత్వ పర్యవేక్షణ పటిష్టం కాలేదని శ్రీధర్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా తనిఖీలు, ఆడిట్లు నిర్వహించి లోపాలను గుర్తించాలని కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రమాదం నేపథ్యంలో అక్టోబర్ 23న కాలుష్య నియంత్రణ మండలి పరిశ్రమ మూసివేత ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. వాటర్ చట్టంలోని సెక్షన్లు 32, 33(ఏ), ఎయిర్ చట్టంలోని సెక్షన్ 31(ఏ) కింద చర్యలు తీసుకుంటూ పరిశ్రమకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని టీజీఎస్పీడీసీఎల్‌ను ఆదేశించిందన్నారు. 48 గంటల్లో అమలు నివేదిక సమర్పించాలని, పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించినట్లు వివరించారు. అయితే ఈ ఉత్తర్వులు పూర్తిస్థాయిలో అమలయ్యాయా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు న్యాయమైన పరిహారం అందించాలని, యాజమాన్యం నిర్లక్ష్యం లేదా భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. గడ్డపోతారం, పాశమైలారం పారిశ్రామిక ప్రాంతాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రసాయన పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు నిర్వహించాలని కోరారు. పరిశ్రమల అభివృద్ధి పేరుతో కార్మికుల ప్రాణాలు, ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెట్టకూడదని, మరోసారి ఇలాంటి విషాదం పునరావృతం కాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆత్మీయ పలకరింపుల మధ్య యెర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు

పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



కోదాడ, నవంబర్ 20 (క్రైమ్ మిర్రర్): కోదాడ యెర్నేని వెంకటరత్నం బాబు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు పలువురు ప్రముఖులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్ర సుధాకర్, వేజెండ్ల శివ నాగు, బండి శ్రీనివాస్ గౌడ్, జూలూరి బసవయ్య తదితరులు మర్యాదపూర్వకంగా యెర్నేని వెంకటరత్నం బాబు గారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సమాజంలో మరింత గుర్తింపు పొందుతూ, చేపట్టే ప్రతి పనిలో విజయాలు సాధించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం అనేది జీవితంలో మరో కొత్త అధ్యాయానికి నాంది అని, ప్రతి సంవత్సరం మరిన్ని అనుభవాలు, మరిన్ని విజయాలను అందిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారితో యెర్నేని వెంకటరత్నం బాబు ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎర్ర సుధాకర్, వేజెండ్ల శివ నాగు, బండి శ్రీనివాస్ గౌడ్, జూలూరి బసవయ్య తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



అగ్నిప్రమాద కుటుంబానికి రెడ్ క్రాస్ చేయూత

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని రమణక్కపేట గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ములుగు రెడ్ క్రాస్ సభ్యులు చేయూతనందించారు.ఇల్లు అగ్నికి అహుతి అయి సర్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ ములుగు జిల్లా ఎంసీ మెంబర్స్ అబ్బు సతీష్, వావిలాల రవితేజ శుక్రవారం బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకుని తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి 25కేజీల బియ్యం, దుపట్లు నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జయరాజు పాల్గొన్నారు.

పొలం దున్నుతుండగా ప్రమాదం.. ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



మునుగోడు క్రైమ్ మిర్రర్ (అక్టోబర్ 20) : పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మునుగోడు మండలంలోని ఉకొండి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పొలంలో ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు చేస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన చందపాక లింగస్వామి (47)అనే రైతు తన వ్యవసాయ భూమిలో పొలం దున్నుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కింద పడడంతో లింగస్వామి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి కుమార్తె ఇద్దరు కుమారులు భార్య సుగుణమ్మ కలదు భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్టు మునుగోడు ఎస్ఐ శోభన్ బాబు తెలిపారు.